ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.04.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ పోర్టల్ లో 73 వేలకు పైగా అభ్యర్థనలు రాగ 44 వేలకు పైగా అనుమతులు ఇచ్చినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.
2. బీజేపీ సీనియర్ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్, మధ్యప్రదేశ్ లలో ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు.
3. ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నా ఆరోగ్యం నా హక్కు అనే ఇతి వృత్తంతో దేశవ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
4. దేశంలోని ఈశాన్య ప్రాంతం దీపకల్ప భూభాగంలో రేపటి వరకు వేడిగాలుల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

-------------------------------

**EC-SUVIDHA**

సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన 20 రోజుల్లో ఎన్నికల్లో వివిధ రకాల ప్రచార అనుమతుల కోసం సువిధ పోర్టల్ ద్వారా 73 వేల దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల సంఘం తెలిపింది. పార్టీలు తమ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ర్యాలీలు, పార్టీ కార్యాలయాల ఏర్పాటు, ఇంటింటి ప్రచారం, వీడియో వ్యాన్ల వినియోగం, హెలీ క్యాప్టర్ల వినియోగం, వాహన అనుమతులు, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యాక్రమాలకు ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ – మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ప్రాతిపదికన సువిధ పోర్టల్ ద్వారా అనుమతులు ఇస్తున్నారు. 44 వేల 600లకు పైగా అభ్యర్థనలకు ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ ప్రాదిపదికన ఆమోదం

తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. కాగా దాదాపు 11 వేల 200 అభ్యర్థనలకు రిజెక్ట్ చేసినట్లు కూడా తెలిపింది. మొత్తం దరఖాస్తుల్లో 10 వేలకు పైగా దరఖాస్తులు డుబ్లికేట్ లేదా చెల్లుబాటు కానివిగా గుర్తించినట్లు తెలిపింది. అత్యధికంగా తమిళనాడు నుంచి 23 వేలకు పైగా దరఖాస్తులు రాగ పశ్చిమ బెంగాల్ నుంచి 12 వేలకు పైగా, మధ్య ప్రదేస్ ముంచి 10 వేలకు పైగ దరఖాస్తులు వచ్చాయి.

**NSD**

-------------------------------

**PM MADHYA PRADESH**

బీజేపీ సీనియర్ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. జబుల్ పూర్ లో గోరఖ్ పూర్ ప్రాంతాంలోని భగత్ సింగ్ చౌక్ నుండి శంకరాచార్య చౌక్ వరకు గంట పాటు జరిగే రోడ్ షోలో ప్రధానమంత్రి పాల్గొంటారు. బీజేపీ వ్యవస్థాపక రోజు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ నుండి దాదాపు ఒక లక్ష 20 వేల మంది పార్టీలో చేరినట్లు బీజేపీ చేరికల కమిటీ కన్వీనర్ నరోత్తం మిశ్రా తెలిపారు. ఎల్లుండి బాలాఘాట్ లో జరిగే ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి పాల్గొంటారు.

కాగా కాంగ్రెస్ పార్టీ మరో 3 నియోజకవర్గాలు, మోరెనా, గ్వాలియర్, ఖాండువా నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించడంతో మధ్యప్రదేశ్ లోని 29 స్థానాలల్లో 28 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించినట్లైంది. కజరకో స్థానానికి సమాజ్ వాద్ పార్టీ అభ్యర్థి నామినేషన్ రిజెక్ట్ కావడంతో గందరగోళం ఏర్పడింది. కాగా రాష్ట్రంలో మొదటి రెండవ దశ ఎన్నికల ప్రచారం ఉదృతంగా సాగుతోంది.

**NSD**

----------------------

**BIHAR PM RALLY**

బీజేపీ సీనియర్ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్ లోని నావడాలో జరిగే

ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్నారు. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించే బహిరంగ సభలో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు వివిధ నియోజకవర్గాల ఎన్డీఏ అభ్యర్థులు హాజరవుతున్నారు. ఈ వారంలో ప్రధానమంత్రి పాల్గొన్న రెండవ ఎన్నికల ర్యాలీ ఇది. ఎప్రిల్ 4వ తేదీన బీహార్ లో జాముయ్ నియోజకవర్గం నుంచి ఎన్నికల శంఖారావన్ని పూరించారు. నావడ నియోజకవర్గ అభ్యర్థిగా బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి డా. సీపీ ఠాకూర్ తనయుడు వివేక్ ఠాకూర్ ను అభ్యర్థిగా ప్రకటించింది. మొదటి దశ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 19న నావడా, గయా, ఔరంగబాద్, జముయ్ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

**NSD**

---------------------------

**JAIPUR ELECTION CAMPAIGNING**

రాజస్తాన్ లో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 3 లక్షల 76 వేల అధికారులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుంటారని ఎన్నికల ప్రదాన అధికారి ప్రవీణ్ గుప్తా తెలిపారు. నిన్న అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 20 వేల 751 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారని తెలిపారు. మరో పక్క రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం పంజుకుంది. బీజేపీ తరపున రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ బికనేర్ లోని కోలాయత్, జుంజునో జిల్లాలోని పిలానీలో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ కూడా బీజేపీ అబ్యర్థుల ప7న ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్  పార్టీ పీసీసీ అధ్యక్షుడు గోవింద్ దోటసారలు ప్రచారం నిర్వహిస్తున్నారు.

**NSD**

------------------------------

**NADDA – KOZHIKODE**

కోజికోడ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి ఎంటీ రమేష్‌కు మద్దతుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిన్న రాత్రి కేరళలోని కోజికోడ్‌లో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ముగింపులో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి నడ్డా మాట్లాడుతూ.. కేరళలో యుడిఎఫ్, ఎల్‌డిఎఫ్ రెండూ ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని, రెండు పార్టీలు కూడా అవినీతి పార్టీలేనని ఆరోపించారు. రాష్ట్రంలో రెండు ఫ్రంట్‌లు స్థానికంగా ఒకదానితో ఒకటి పోరాడుతున్నప్పటికీ, జాతీయ స్థాయిలో వారు చేతులు కలపడం సైద్ధాంతిక గందరగోళానికి నిదర్శనమని అన్నారు. అన్నారు. గడచిన పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ - యువత, మహిళలు, రైతులు, ఇతర అణగారిన వర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకున్నారని అన్నారు.

**NSD**

------------------------------

**WORLD HEALTH DAY**

ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఆరోగ్య సేవలు అందుకోలని ప్రపంచ జనాభాలో సగం మందికి పైగా ఉన్న 4.5 బిలియన్ ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి తీసుకరావడానికి నా ఆరోగ్యం నా హక్కు అనే ఇతి వృత్తంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎయిమ్స్ ప్రొఫెసర్ డా. రీమా దాదా మాట్లాడుతూ.. నిత్య జీవితంలో కొన్ని మార్పులు చేసుకుని, యోగా చేయడం ద్వారా జీవ శైలీ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 1950లో మొదటి ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని WHO నిర్వహించింది.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

భారత వాతావరణ శాఖ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, పశ్చిమబెంగాల్, ఒడిషా రాష్ట్రాల్లో ఈ రోజు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. రానున్న ఆరు రోజుల్లో దేశ ఈశాన్య ప్రాంతంలో తీవ్రమైన గాలులు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ గాలులు గంటకు 50 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతారరణ శాఖ తెలిపింది. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిషా, బీహార్ లలో రేపటి వరకు ఇలాంటి పరిస్థితులు నెలకొంటాయని తెలిపింది. దేశ పశ్చిమ దక్షిణ ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళలలో కూడా రేపటి వరకు అక్కడక్కడ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఉత్తర భారతదేశం ముఖ్యంగా ఉత్తరాఖండ్ లో రానున్న ఆరు రోజుల పాటు స్వల్ప వర్షాలతో పాటు మంచు కురిసే అవకాశం ఉంది. ఒడిషా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస గఢ్ లలో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. దేశ ఈశాన్య ప్రాంతం దీపకల్ప భూభాగంలో రేపటి వరకు వేడిగాలుల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ ఐఎండీ తెలిపింది. కాగా ఈరోజు గోవా, కర్ణాటకలో వాతవరణంలో వేడి, తేమ పరిస్థితులు నెలకొంటాయని తెలిపింది. ఇవే పరిస్థితులు ఈనెల 10 వరకు గుజరాత్, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళలలో కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు, నాలుగు రోజుల్లో ఉత్తర భారత దేశంలో గరిష్ట ఉష్నోగ్రతలు తగ్గు ముఖం పట్టవచ్చని తెలిపింది. కాగా దేశంలోని మిగతా ప్రాంతాల్లో మాత్రం గరిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి మార్పులు ఉండవు.

**NSD**

-------------------------------

**NT.IPL CRICKET**

ఐపిఎల్ క్రికెట్ లో ఆరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. రాత్రి 7.30 గంటలకు లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. కాగా నిన్న రాత్రి

జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ క్రికెట్‌లో రాజస్థాన్ రాయల్స్ 6 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ 19.1 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ తరఫున జోస్ బట్లర్ 100 పరుగులతో అజేయంగా నిలిచాడు. అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. బెంగళూరు తరుపున విరాట్ కోహ్లీ 72 బంతుల్లో 113 నాటౌట్‌తో సెంచరీ సాధించాడు.

**NSD**

--------------------------------

## HOCKEY- IND VS AUS

ఈ మధ్యాహ్నం 2.10 గంటలకు ఆస్ట్రేలియాలోని పెర్త్ లో జరిగే మ్యాచ్ లో భారత పురుషుల బృందం ఆస్ట్రేలియాతో తలపడుతుంది. 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఈ రోజు రెండో మ్యాచ్ జరుగుతుంది.

**NSD**

-------------------------------

## TELANGAN-JANA JATARA

తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో "జన జాతర" పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభతో తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఆవిష్కరించిన అనంతరం భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

**NSD**

-----------------------------

**SB** **FSP-I** **07.04.2024**

**<><>ADARSH/1017 HRS**

**SB :: MADHVI FSP-I**
**07.04.2024**
**JAIPUR ELECTION CAMPAIGNING**

Voting through postal ballots has started for the personnel engaged in Lok Sabha election duty in Rajasthan. Chief Electoral Officer Praveen Gupta said that 3 lakh 76 thousand officers and employees engaged in Lok Sabha duty have been facilitated to vote through postal ballots, said Mr. Gupta. Yesterday, 20 thousand 751 personnel used their franchise on the first day at the facilitation centres set up in all the districts. Meanwhile, election campaigning has now intensified in the State. More from our correspondent -

***Political heat has also started rising Along with the increasing temperature in the state. Congress and BJP have now fielded their senior leaders for the election campaign. Union Defense Minister and senior BJP leader Rajnath Singh will address public meetings in Kolayat in Bikaner and Pilani in Jhunjhunu district today. Uttar Pradesh Chief Minister Yogi Adityanath will hold public meetings in favour of BJP candidates in three Lok Sabha constituencies. On behalf of Congress, former Chief Minister Ashok Gehlot and State President Govind Dotasara will address public meetings in favour of party candidates at various places. — Jitendra Dwivedi, Akashwani News, Jaipur***

**JITENDRA DWIVEDI,JAIPUR/MAIL/0739 HRS**

**SB FSP-I 07.04.2024**

**REV. WORLD HEALTH DAY**

World Health Day is being celebrated today to raise global health awareness. The World Health Organisation (WHO) has declared 'My health, my right' as the theme this year to address the grave lack of essential health services to at least 4.5 billion people, more than half of the world's population.

**Speaking to Akashwani News, AIIMS New Delhi Professor, Dr. Rima Dada said that key changes in lifestlye and adoption of practices such as yoga can help beat lifestyle diseases that have been growing at an alarming rate, especially amongst the youth.**

**[ SB - INT. REEMA DADA AIIMS / PRODUCTION]**

The World Health Day was first celebrated in 1950 by the WHO to mark the organization’s founding and draw global attention on the importance of health.

**<><>ADARSH/1033 HRS**

**SB :: MADHVI FSP-I**
**07.04.2024**
**PM MADHYA PRADESH**

Senior BJP leader and Prime Minister Narendra Modi will kick off the campaign in Jabalpur, Madhya Pradesh today. Mr. Modi will participate in a roadshow in Jabalpur.***Senior BJP leader and Prime Minister Narendra Modi will start his election campaign in Madhya Pradesh today. Mr. Modi will lead a roadshow for about an hour from Bhagat Singh Chowk to Shankaracharya Chowk in Jabalpur at 6 pm. At the same time, the convener of BJP's new joining team Narottam Mishra has claimed that 1.25 lakh people have joined BJP in one day on BJP's foundation day. Among these, the highest number is of leaders coming from Congress.Meanwhile, with the announcement of the remaining three candidates for Morena, Gwalior and Khandwa by the Congress, the contest on 28 seats out of 29 constituencies in Madhya Pradesh has become clear, while there is confusion in Khajuraho seat due to the rejection of the nomination of Samajwadi Party candidate.***
***The campaign for the first and second phases has also intensified***

**CB: SUMIT FSP-II 07.04.2024**
**HOCKEY- IND VS AUS**

In Hockey, the Indian mens team will face Australia in the second match of the five match series in Perth, Australia today. The match is scheduled to start at 2.10 PM, IST.

In the series opener, Australia defeated India, 5-1 yesterday. The third match of the series will be played on Wednesday at the same venue.

**<><><>PKM/VISHNU/NET/0720 HRS**

**SB FSP-I 07.04.2024**
**IMD-WEATHER <><>ADARSH/0727 HRS**
The India Meteorological Department (IMD) has issued orange alert in parts of Maharsthra, Madhya Pradesh, Chhatisgarh, West Bengal and Odisha **for today.** The IMD has forecast moderate rainfall with isolated thunderstorms, lightning and gusty winds over various parts of the nation. In North East India, these conditions will prevail during the next six days with gusty winds of upto 50 kilometers per hour speed. In East India, these conditions will be present over Jharkhand, West Bengal, Odisha and Bihar till tomorrow. In West and South India, the same weather conditions will continue over Andhra Pradesh today, over Tamil Nadu, Puducherry and Telangana tomorrow, and over Maharasthra and Kerala till the 12th of this month. In North India, light rainfall and snowfall will be present over Uttarakhand during the next 6 days. The IMD has also predicted hailstorm over Odisha, Madhya Pradesh, Maharashtra and Chhattisgarh today.

Meanwhile, the IMD has predicted heatwave conditions across parts of east and peninsular India today and tomorrow. Heatwave will prevail over parts of Tamil Nadu, Karnataka and Telangana today. The IMD added that hot and humid weather will continue over Karnataka and Goa today, and over Gujarat, Andhra Pradesh, Puducherry and Kerala till the 10th of this month. The weather agency has predicted gradual fall in maximum temperatures by 2 to 3 degrees Celsius over parts of Northwest India during next 3-4 days. No significant change in maximum temperatures very likely over rest parts of the country.

**SB :: MADHVI FSP-I**
**07.04.2024**
**BIHAR PM RALLY**

Senior BJP leader and Prime Minister Narendra Modi will hold an election rally in Nawada in Bihar today. The Prime Minister will address a public meeting around 11 am supporting the NDA candidate. Along with BJP leaders, members of other constituent parties of NDA will also attend the rally.

This is the second election rally of the Prime Minister within a week. Earlier on the 4th of April, Mr. Modi had launched the Lok Sabha election campaign of NDA in the State from Jamui constituency. From the Nawada

parliamentary constituency, BJP has fielded Vivek Thakur, who is the son of senior BJP leader and former Union Minister Dr. C P Thakur. The elaborate security arrangements have been made in view of Mr. Modi's programme in Nawada.

Polling will be held on the 19th of April in the Nawada Lok Sabha segment along with Gaya, Aurangabad and Jamui under the first phase of parliamentary elections.

**DHARMENDRA/PATNA/MAIL/0635 HRS**

**SB FSP-I 07.04.2024**

**EC-SUVIDHA**

The Election Commission said that over 73 thousand applications have been received on the Suvidha Portal in just 20 days since the announcement of General Elections 2024. Recognising the importance of the election campaign period, where parties and candidates engage in activities to reach out to voters, the Suvidha Portal caters to a diverse range of permission requests transparently on the First in First Out principle. It caters to permissions for organising rallies, opening temporary party offices, door-to-door canvassing, video vans, helicopters, obtaining vehicle permits, and distributing pamphlets.

The Commission said, more than 44 thousand 600 requests have been approved and the First in First out principle is ensuring a level playing field for parties and candidates. It said, Suvidha Portal also promotes transparency in election management. The Poll Body said that nearly 11 thousand 200 requests had been rejected which is 15 per cent of the total requests received and over 10 thousand applications were cancelled as were invalid or duplicates. The rest of the applications are under process. Maximum requests of over 23 thousand were received from Tamil Nadu followed by West Bengal nearly 12 thousand and Madhya Pradesh over 10 thousand.

The Suvidha portal is a technological solution developed by ECI to ensure a level playing field upholding the democratic principles of free, fair and transparent elections. Demonstrating an impressive track record, the Suvidha Portal streamlined the process of obtaining and acting upon requests for permissions and facilities from political parties and candidates during the election period.

Accessible through the Suvidha Portal (suvidha.eci.gov.in), political parties and candidates can seamlessly submit permission requests online from anywhere, at any time. Additionally, offline submission options are available to ensure inclusivity and equal opportunity for all stakeholders.

**<><>ANUPAM/1130 HRS**